# పూటకో పార్టీ మారే రాజగోపాల్ రెడ్డిని నమ్మొద్దు

- ఎన్నికల వచ్చినప్పుడే ఆయనకు ప్రజలు గుర్తుకొస్తరు
- సీఎం కేసీఆర్ సైనికుడిగా మీకు సేవలందిస్తున్నా
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



గట్టుప్పల్ : అంతంపేట ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పక్కన మర్రిగూడ జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి

మర్రిగూడ, నవంబర్ 26 : పూటకో పార్టీ గంటకో మాట మాట్లాడే రాజగోపాల్ రెడ్డి మాయమాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ నల్లగొండ అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని తిరుగండ్లపల్లి, తమ్మడపల్లి, నర్సింహాపురం, అజిలాపురం, యరగండ్లపల్లి, రాంరెడ్డిపల్లి, తానేదార్‌పల్లి, శివన్నగూడెం, ఖుదాభక్ష్‌పల్లి గ్రామాల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే పదవీకి రాజీనామా చేసిన మరుక్షణమే మునుగోడుకు పట్టిన దరిద్రం వదిలిందన్నారు. తన ఓటు తాను కూడా వేసుకోలేని వ్యక్తికి మనము ఓటెయ్యాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డికి ఎన్నికలొచ్చినప్పుడే ప్రజలు గుర్తుకు వస్తారని మండిపడ్డారు. రాష్ట్రానికి సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అన్నారు.ఆయన పాలనలోనే తెలంగాణ రాష్ట్రం క్షేమంగా ఉంటుందన్నారు. కారు గుర్తుపై ఓటేసి మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించి గెలిపిస్తే మునుగోడును మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతిరెడ్డి మాట్లాడుతూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజకీయాలను పూర్తిగా కలుషితం చేశాడని అన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు,ప్రజలు ఘన స్వాగతం పలికారు.కోలాటం,బోనాలు,బతుకమ్మలతో ప్రచారాన్ని హోరెత్తించారు. కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, జడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దంటు జగదీశ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మునగాల నారాయణ రావు,మునగాల వెంకటేశ్వర్ రావు,కాకులవరం లక్ష్మారెడ్డి,మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్, సర్పంచులు ఆంబోతు సుధాకర్ నాయక్, మాడెం శాంతమ్మావెంకటయ్య, ఎంపీటీసీలు గండికోట రాజమణీహరికృష్ణ,దంటు జ్యోతి, దాసరి మమతాగోపాల్, లపంగి నర్సింహ,బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్ పాల్గొన్నారు.

## ప్రజలు ఆలోచించి ఓటేయాలి

గట్టుప్పల్: సొంత లబ్ధి కోసం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిండు రాజగోపాల్ రెడ్డి తాను రాజీనామా చేస్తూనే నియో జకవర్గానికి నిధులు వచ్చాయనడం సిగ్గు చేటని అన్నారు. రాజగోపాల్‌రెడ్డి మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోయి..గోసపడుద్దని.. బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని అంతంపేట గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రజలు ఆయనకు ర్యాలీతో బోనాలు, డప్పు చప్పుళ్లు, మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఆలోచించి సరైన సమయంలో సరైనా నిర్ణయం తీసుకోవాలన్నారు. గట్టుప్పల్ మండల వాసుల చిరకాల వాంఛ నెరవేర్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే మునుగోడులో అభివృద్ధి కుంట పడుతున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకురాలు పాల్వాయి స్రవంతి మర్రిగూడ ఎంపీపీ మోండు మోహన్ రెడ్డి, సర్పంచ్ మాదగోని శేఖర్, ఎంపీటీసీ నేనావత్ బంతిలాల్, బీఆర్ఎస్ మర్రిగూడ మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు ఐతరాజు హనుమంతు, వీరమళ్ల రాజు, సురిగి సందీప్, ఐతరాజు స్వామి, లింగయ్య, నర్సింహ, మల్లేశ్ పాల్గొన్నారు.



మర్రిగూడ : కుదాభక్ష్‌పల్లిలో ప్రచారానికి హాజరైన జనం

## బీఆర్ఎస్‌లో చేరిక

మునుగోడు : మండలంలోని కొరకటికల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన, బూత్ ఇన్‌చార్జిలు పలువురు నాయ కులు, కార్యకర్తలు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బోడిశ వెంకన్న, అన్నం నాగరాజు,మాలిగ శివ, నవీన్, లింగస్వామి,అంజయ్య, నర్సింహ ఉన్నారు.ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, సర్పంచ్ వల్లూరి పద్మాలింగయ్య, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మందుల సత్యం,బీ ఆర్ఎస్ సీనియర్ నాయకుడు లాల్‌బహదూర్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు అయితగోని శేఖర్‌గౌడ్, చండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిళ్ల వెంకట్‌రెడ్డి, బోడిశ లింగయ్య పాల్గొన్నారు.



నాంపల్లి : కాంగ్రెస్ కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న రవీందర్ రెడ్డి

# సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

- రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి
- 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరిక

నాంపల్లి, నవంబర్ 26 : రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ అందిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయని రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దాపురం, దేవత్ పెల్లి గ్రామాలకు చెందిన 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుమ్మడపు నర్సింహారావు, మాల్ మార్కెట్ డైరెక్టర్ నడింపల్లి యాదయ్య, దేవత్ పల్లి సర్పంచ్ కుందారపు రమేశ్, రమావత్ శంకర్ నాయక్ ఎంపీటీసీ, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు బత్తుల విజయ్, యాదయ్య, రవి ,శీను , గుండెబోయిన శ్రీశైలం, ఒంటెద్దు సత్తిరెడ్డి, పల్లె యాదయ్య ,పల్లె చిన్న సైదులు, కడారి వెంకటయ్య ఉన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిక

చండూరు : మండలంలోని ఇడికూడ, తాస్కానిగూడెం గ్రామాలకు చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆమె గులాబీ కండువా కప్పి పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో ఇడికూడ సర్పంచ్ నల్ల లింగయ్య యాదవ్, నాయకులు హరినాధరావు, కట్ట అంజయ్య బొమ్మరబోయిన వెంకటేశం, ఆవుల శేఖర్, పన్నాల లింగంయాదవ్, చొప్పరి లింగయ్యయాదవ్, పన్నాల శ్యామ్, రవితేజ, దాసరి స్వామి యాదవ్ ఉన్నారు.



చండూర్: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

# చేనేత కార్మికులకు అండగా బీఆర్ఎస్

- మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్
- మర్రిగూడలో పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్

మర్రిగూడ,నవంబర్ 26 : చేనేత కార్మికులకు బీఆర్ఎస్ ప్రభుత్వమే అండగా నిలిచిందని మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ అన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం నిర్వహించిన పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో చేనేత పరిశ్రమ వివక్షకు గురైందన్నారు. సీఎం కేసీఆర్ చేనేతల అభివృద్ధికి అన్నీ సంక్షేమ పథకాలను వర్తింపచేశారన్నారు. చేనేతలకు పింఛన్లు, బీమా, పరిశ్రమల విస్తరణతో పద్మశాలీలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని పేర్కొన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జెల్లా మార్కండేయులు, డాక్టర్ కర్నాటి శ్రీనివాస్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ, బీఆర్ఎస్ గట్టుప్పల్ మండలాధ్యక్షుడు ఇడెం కైలాసం, గ్రామశాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి, నాయకులు పాల్గొన్నారు.


## FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of Candidate : Prabhakar Reddy Koosukuntla, H.No:10-9, Lingavarigudem, Majira-sarvel, Sarvel, Narayanpur (Mdl.), Yadadri Bhuvangiri Dist-508253

Name of political party : BHARAT RASHTRA SAMITHI

Name of Election : GENERAL ELECTIONS TO TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY-2023

Name of Constituency : 93-MUNUGODE ASSEMBLY CONSTITUENCY

1. PRABHAKAR REDDY KOOSUKUNTLA a candidate for the Above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of Cases(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | Spl.Magistrate, Hayathnagar, Hayathnagar, Ranga Reddy District | FIR No:534/11, Police Station Hayathnagar CC no. 110/2015 | Pending | U/s. 341, 427 and 188 IPC Allegations of Wrongful Confinement, Trespass and disobedience of an order duly promulgated by a public servant during Telangana Agitation |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of the Court | Case No and dated | Name of Court & date(s) of Order(s) | Description of Offence(s) & Punishment Imposed |
|---|---|---|---|---|
| 1 | XIV Metropolitan Magistrate, Cyberabad | CCNo:1941/2009 Cheque Dishonoured | 18.09.2012 | Simple imprisonment for one month. Appeal has been CRL RP No:100/2012 on the file of II ADJ, RR Dist Both Parties Compromised in Lokadalath and the appeal was allowed and disposed by acquitting the appellant |